ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 359 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 6 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం



## మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనరకుమార డిసనాయక

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం):** శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

# కావాలనే ఫేక్ వీడియోల సృష్టి



### గచ్చిబౌలి భూములుపై దుష్ప్రచారం
### అటవీ జంతువులకు ప్రాణహాని జరిగినట్లు చిత్రీకరణ
### ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు

..మిగతా 2లో



### శ్రీరామనవమి వేడుకలకు
# అయోధ్య ముస్తాబు

### నేడు బాలరాముడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు
### నాలుగు నిమిషాలపాటు బాల రాముడికి సూర్య తిలకం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం):** శ్రీరామ నవమి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ముస్తాబవుతోంది. అక్కడ నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని ఆలయ అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆదివారం నవమి సందర్భంగా ఆలయంలో బాల రాముడికి ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నారు. అంతేకాదు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సూర్య తిలకం దిద్దనున్నారు. సూర్య కిరణాలు దాదాపు నాలుగు నిమిషాల పాటు బాల రామయ్య నుదుటిపై పడనున్నాయి. ప్రత్యక్ష దైవంగా భావించే సూర్యనారాయణుడు తన కిరణాలతో బాలరామయ్యకు తిలకం దిద్దనున్నాడు. ఈ వేడుకను

..మిగతా 2లో

# హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక

### సీఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ
### విపక్ష నేత కెసిఆర్ గైర్హాజరు



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం):** హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి డుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్‌ఆర్‌సీలో ఛైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ ఛైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త

..మిగతా 2లో

### బాబూ జగ్జీవన్ రామ్‌కు
# ఘన సీఎం నివాళి

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం):** మాజీ ఉప ప్రధాన మంత్రి డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని సిఎం రేవంత్ తదితరులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. బషీర్ బాగ్ లోని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీలు వి .హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు కూడా నివాళి అర్పించారు.





# పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

### పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు
### పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం):** రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రతినిధుల సదస్సు లో పార్క్ హయత్ లో పలువురు

..మిగతా 2లో

# 15 నుంచి సీఎం రేవంత్ బృందం జపాన్ పర్యటన

### రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం
### వారం రోజుల పర్యటన ఖరారు

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం):** రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరాయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌ఫో2025'కు సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు

..మిగతా 2లో





# 15 నుంచి సీఎం రేవంత్ బృందం జపాన్ పర్యటన

మొదటి పేజీ తరువాయి...

పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ- కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు- జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు- సిఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టు-బడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు- దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రియల్ ఎక్స్ పో-2025'లో సిఎం రేవంత్ టీ-మ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పెవిలియన్‌ను అన్ని రాష్ట్రాలు సంయుక్తంగా వినియోగించుకుంటూ, ప్రతి రాష్ట్రానికి రోజు వారీగా -టైమ్ స్లాట్ కేటాయించనున్నారు. తెలంగాణకు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు అవకాశం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాల గురించి అక్కడి పారిశ్రామికవేత్తలకు తెలియజేయనున్నారు. ఈ ఎక్స్ పోకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరుకానున్నారు. కేంద్రం కేటాయించిన పెవిలియన్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్‌ను ఏర్పాటు- చేయనున్నారు. ఇది రాష్ట్రానికి పెట్టుబడుల రాబాటలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీలను పెట్టుబడుల నిమిత్తం తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించిన విషయం తెలిసిందే. జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సిఎం రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక మరోవైపు, ఇటీవల వైరల్ అయిన హెచ్సీయూ భూముల అంశం గురించి మీడియా ప్రశ్నించగా, మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ ... ఆ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది, కాబట్టి నేను దానిపై మాట్లాడలేనని పేర్కొన్నారు.



# శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు

మొదటి పేజీ తరువాయి...

తిలకించేందుకు ట్రస్ట్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇక నవమి రోజు ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు అభిషేకం, ఉదయం 10.40 గంటల నుంచి 11.45గంటల మధ్య ఆరాధన కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, ఏటా శ్రీరామనవమి రోజున రాముడి విగ్రహం నుదుటన సూర్య కిరణాలు ప్రసరించేలా అధికారులు ఆలయ నిర్మాణంలో ప్రత్యేక వ్యవస్థను రూపొందించారు. ఆలయం మూడో అంస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడేలా ఏర్పాట్లు చేశారు. ఇందు కోసం పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఓ పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కనిపిస్తుంది. మూడున్నర నిమిషాల పాటు కనిపించే ఈ సూర్యకిరణాల తిలకం 58 మిల్లీ మీటర్ల పరిమాణంతో ఉంటుంది. ఇందులో రెండు నిమిషాలు పూర్తి స్థాయిలో తిలకంగా కనిపిస్తుంది.



బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

# డాక్టర్ బాబు జగ్జీవన్ రాం ఆశయాల ముందుకు తీసుకెళుతున్న ప్రధాని మోడీ

## బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 5(ప్రభాత ఉదయం) డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను భారత ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు తీసుకెళ్తున్నారని బిజెపి తెలంగాణ రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరంఘర్ చౌరస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు కోరని సదానందం, బాబురావు, క్రాంతికుమార్ ,మల్లేష్ లు పాల్గొన్నారు

# పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

మొదటి పేజీ తరువాయి...



పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచస్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా మార్చుతామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు- చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపార వేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# కావాలనే ఫేక్ వీడియోల సృష్టి

మొదటి పేజీ తరువాయి...

వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. వివాదాస్పదమైన హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌టూల్స్‌ను సమకూర్చుకోవాలన్నారు.



# బీసీలంటే కాంగ్రెస్‌కు చిన్నచూపు

## అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటులో నిర్లక్ష్యం
## విగ్రహసాధనకు 8న ఇందిరాపార్క్ వద్ద దీక్ష
## విగ్రహ సాధనాదీక్ష పోస్టర్ ఆవిష్కరణలో కవిత

హైదరాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలంటే చిన్నచూపని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటులో జాప్యమెందు కని నిలదీశారు. శనివారం ఉదయం తన నివాసంలో బీసీ సంఘాల నాయకులతో కలిసి పూలే విగ్రహ సాధన దీక్ష పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 8న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న విగ్రహ సాధన దీక్షకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అణచివేత, పీడన, అంటరానితనం లాంటి రుగ్మతలపై జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని.. ఆయన విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేసి గౌరవించుకుందామని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పలు సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహ ఏర్పాటు-లో ఉద్దేశ్యపూర్వకంగా జాప్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి పెంచేందుకే విగ్రహ సాధన దీక్ష చేపడుతున్నామని అన్నారు. బీసీలకు స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేశామని ప్రచారం చేసుకుంటు-న్న కాంగ్రెస్ ప్రభుత్వం.. పెంచిన రిజర్వేషన్ల అమలులో కోసం చిత్తశుద్ధితో ప్రయత్నించడం లేదన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్ లో రిజర్వేషన్‌లు పెంచుతూ బిల్లు పాస్ చేసినా కేంద్ర ప్రభుత్వం వద్దకు ఎందుకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదో సమాధానం చెప్పి తీరాలన్నారు. కేంద్ర వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తే బీసీ రిజర్వేషన్ల పెంపుపై అన్ని పార్టీలు కేంద్రంపై ఒత్తిడి పెంచుతాయన్న భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనుకంజ వేస్తున్నారని అన్నారు. తన పదవిని కాపాడుకునేందుకు అన్నిరకాలుగా అండగా నిలుస్తున్న ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి రాజకీయంగా ఎలాంటి ఇబ్బంది రావొద్దన్నదే రేవంత్ ప్రయత్నం అన్నారు. అందుకే

అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల పెంపు తీర్మానాన్ని కోల్డ్ స్టోరేజీలోకి పంపేస్తున్నారని వివరించారు. అసెంబ్లీలో పాస్ చేసిన తీర్మానం అమలు చేసే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వెంట పడుతామని హెచ్చరించారు. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆయా వర్గాలను పూర్తిగా విస్మరించిందన్నారు. తన జీవితాంతం సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహనీయుడు పూలే విగ్రహ ఏర్పాటు- విషయంలో ఎందుకు భేషజాలకు పోతున్నారని ప్రభుత్వ పెద్దలను నిలదీశారు. దేశంలో అనేక సాంఘిక దురాచారాలు అమలవుతోన్న సమయంలోనే అంతరానితనం నిర్మూలన కోసం మహాత్మా పూలే ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. సామాజిక వివక్షను ఎదుర్కొంటున్న మహిళలకు సమానత్వం కోసం కృషి చేశారని.. తన సతీమణి సావిత్రి భాయి పూలేకు చదువు నేర్పించి ఆమె ద్వారా ఎందరో మహిళలకు ఆయన చదువు చెప్పించారని అన్నారు. ఆయనకు నివాళు లర్పించడంతోనే పాలకుల బాధ్యత తీరదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. మహాత్మా పూలే ఆశయాలను అమలు చేసినప్పుడు మాత్రమే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టు- అన్నారు. కేసీఆర్ గారి హయాంలో బీసీల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకులాలు, ఓవర్సీస్ స్కాలర్‌షిప్ లు ప్రవేశపెట్టి ఆయన స్ఫూర్తిని కొనసాగించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గురుకులాలు దెబ్బతిన్నాయని, ఓవర్సీస్ స్కాలర్‌షిప్ లు, ఫీ రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ ల కోసం విద్యార్థులు తంటాలు పడే పరిస్థితి తలెత్తిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే పూలే విగ్రహ సాధన దీక్షకు అన్నివర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక

మొదటి పేజీ తరువాయి...

కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు- పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీ-లో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ- సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీ-లో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ- సమావేశాలు ముగిశాయి. హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ- సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్‌కు సంబంధించిన సెలెక్షన్ కమిటీ- సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు- విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్


## కాథలిక్ చర్చిల ఆస్తపై ఆర్‌ఎస్ఎస్ కన్ను
## సమిష్టి ఎదుర్కోవాల్సిందే: రాహుల్ ట్వీట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం): వక్ఫ్ బిల్లు తరవాత ఇప్పుడుప్రభుత్వం దృష్టి క్రిష్టియన్ మైనార్టీలపై పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్త్రవ మతమే ఆర్‌ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్‌ఎస్ఎస్ మౌత్‌పీస్ వెల్లడించిందని అన్నారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్‌ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యతని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు-2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. వక్ఫ్ తర్వాత ఆర్‌ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్త్రవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు. ఆర్‌ఎస్ఎస్ వెబ్‌సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూయజమానులుగా ఉన్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవిష్యత్తులో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది. వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది. అంతకుముందు వక్ఫ్ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం.

# బాబు జగ్జీవన్ చూపిన మార్గంలో నడవాలి


ఆరాంఘర్ చౌరస్తాలో జరిగిన బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్


బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




బుద్వేల్, ఆరాంఘర్ చౌరస్తాలలో బాబు జగ్జీవన్ రాం విగ్రహాలకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్


ఆరాంఘర్, బుద్వేల్ చౌరస్తాలలో బాబు జగ్జీవన్ రాం విగ్రహాలకు నివాళులు అర్పించిన బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



బాబు జగ్జీవన్ రాంకు నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతున్న బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి


ఆరాంఘర్ చౌరస్తాలో జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్


బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి నివాళులు అర్పించిన రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్


బాబుజీ కు నివాళులు అర్పించిన శాసన మండలి మాజీ చైర్మన్ కనకమామిడి స్వామీ గౌడ్ తదితరులు




బాబు జీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జర్నలిస్టులు


బుద్వేల్ లో అరుంధతి సంక్షేమ సంఘం నాయకులు

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

రాజేంద్రనగర్ , ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం) : బాబు జగ్జీవన్ చూపిన మార్గంలో నడుస్తు వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఉన్న దళిత ప్రజలను కోరారు. రాజేంద్రనగర్ సర్కిల్ బాబు జగ్జీవన్ం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆద్వర్యంలో శనివారం ఆరాంఘర్ బాబు జగ్జీవన్ రాం చౌరస్తాలో జరిగిన బాబు జగ్జీవన్ రాం జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజేంద్రనగర్ సర్కిల్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని. ఈ విషయమై ఇప్పటికే కలెక్టర్ కు పంపించానన్నారు. రాజేంద్రనగర్ లో డిగ్రీ కళాశాల కోసం అడిగారని, స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, శాసనమండలి మాజీ చైర్మన్ కె. స్వామీ గౌడ్ సహకారం తీసుకుని డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. దశలవారిగా అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా తీరుస్తానన్నారు.

**బాబు జగ్జీవన్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన నాయకులు, అధికారులు**

రాజేంద్రనగర్ సర్కిల్ లో బాబు జగ్జీవన్ రాం జయంతి ఉత్సవాలు ఆరాంఘర్, బుద్వేల్ ప్రాంతాలలో పెద్ద ఎత్తున జరిగాయి. ఈ కార్యక్రమాలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, శాసనమండలి మాజీ చైర్మన్ కె. స్వామీ గౌడ్, బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్, డీఎస్ ఏ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, రాజేం ద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్, ఉత్సవాల కమిటీ నాయకులు ఎ సూర్యం. దాసరి రమేశ్, కోరని ప్రసాద్, కోరని వర ప్రసాద్, కోరని సదానంద్ తో పాటు వివిధ పార్టీల కు చెందిన నాయకులు , జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ఈ నెల 11న రాజేంద్రనగర్ లో నిర్వహించనున్న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతు ఉత్సవాల కమిటీ అధ్యక్షులు బండారి శంకర్ అద్వర్యంలో శనివారం రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతురావును కలసి ఆహ్వానం ఆందజేశారు.
- బద్వేల్, ప్రభాత ఉదయం


బీజేపీ ఎంపీ డి కె అరుణ ను సన్మానిస్తున్న బొక్క బాల్ రెడ్డి

## బీజేపీ ఎంపీ డీకే అరుణకు సన్మానం

బుద్వేల్, ఏప్రిల్ (ప్రభాత ఉదయం) : వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లు లోకసభ, రాజ్యసభ లో విజయవంతంగా పాస్ అయిన సందర్భంగా శనివారం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణను కలసిన ఆ పార్టీ నాయకులు బొక్క బాల్ రెడ్డి ఆమెను సన్మానించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ లో సభ్యురాలు గా ఉన్న డీకే అరుణ వక్ఫ్ బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు.

## ఘనంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ**



కూకట్‌పల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ జనంపల్లి పురేందర్ రెడ్డికి సన్మానం చేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ చంద్రకాంత్, సంజీవరెడ్డి, కార్పొరేటర్ రోజా దేవి, గొట్టుముక్కల భాస్కరరావు, గొట్టుముక్కుల పాండురంగారావు, గొట్టుముక్కుల దేశాలు, ఆర్ కార్తీక్ రావు, కురుమూర్తి స్వామి, మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు రామచంద్ర రావు జి నర్సింగరావు, డాక్టర్ వంశీ, తాండవ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, భగవాన్, శ్రీధర్, సూర్యనారాయణ, సుధాకర్, జి ప్రసాద్, వెంకట్ రాజ్, పురుషోత్తం, కిషోర్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, మూర్తి, గ్రానైట్ సూర్యనారాయణ, కిషోర్, నాయకులకు కమిటీ సభ్యులు కాలనీవాసులు మహిళ సోదరీమణులు, మిత్రులకు పత్రిక సోదరు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## మాదిగల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్

**ప్రభుత్వం పెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం) మాదిగ జాతి ముద్దు బిడ్డ, మాదిగల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన అడుగుజాడల్లో మాదిగలు నడవాల్సిన అవసరం ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. మాదిగల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈనేపథ్యంలోనే ఎస్సి వర్గీకరణను చేపట్టిందని అన్నారు. శనివారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా లో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్, ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి అధికారిక వేడుకలకు విచ్చేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజీవ్ యువకిరణం పథకంలో ఎస్సి, ఎస్టి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మల్లిగారి లక్ష్మయ్య, బందీగా బాల నర్సింహా, నల్లాల రమేష్, కుక్కల రమేష్, ప్రసన్న కుమార్, జిల్లా ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, గజానంద్ శేఖర్, జల్లా శివ, మాదరి శ్రీనివాస్, రిషి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఇరు సంస్థల అధికారులు

## గిరిజనాభివృద్ధిపై కలసి పనిచేద్దాం

బుద్వేల్, ఏప్రిల్5(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐఆర్డీపీఆర్), భువనేశ్వర్ లోని కళింగ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీమ్డ్ యూనివర్సిటీ (కెఐఎస్ఎస్–డీయు) లో శనివారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాజేం ద్రనగర్ లోని ఎన్ఐఆర్డీపీఆర్ లో ఈ అవగాహన ఒప్పందంపై ఇరు సంస్థల అధికారులు సంతకాలు చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ఈ రెండు సంస్థలు కలసి పనిచేయనున్నాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఐర్డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్రకుమార్, కెఐఎస్ఎస్–డీయు వ్యవస్థాపకురాలు డాక్టర్ అచ్యుత సమంత తో పాటు ఇరు సంస్థలకు చెందిన మనోజ్ కుమార్, డాక్టర్ ప్రశాంత్ కుమార్ రౌత్రి, ప్రొఫెసర్ ఆర్ ఎస్ గవళి, ప్రొఫెసర్ జ్యోతిష్ సత్పాలన్, డాక్టర్ దిగంబర్ ఎ చిమాన్కర్, డాక్టర్ కేశవరావు తదితరులు పాల్గొన్నారు.




## రవీస్ బ్రిలియంట్ హై స్కూల్‌లో స్పేస్ ఎక్స్‌పోను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

బుద్వేల్, ఏప్రిల్(ప్రభాత ఉదయం) : ప్రతి విద్యార్థిలో ఓ శాస్త్రవేత్త దాగి ఉంటాడని, వారి తెలివిని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉంటుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్ శాంతినగర్ లోని రవిస్ బ్రిలియంట్ హై స్కూల్ లో శనివారం భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలోని రిమోట్ సెన్సింగ్ సెంటర్ సహకారంతో స్పేస్ ఎక్స్ పో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అంతరిక్ష పరిశోధనలు ఎలా ఉంటాయో విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు చూపెట్టిన రిమోట్ సెన్సింగ్ సెంటర్ శాస్త్రవేత్తలను అభినందించారు. కార్యక్రమ ంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ఎం.ప్రభాకరచారి, పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్ ఎస్ఆర్ కస్తూరి భాయి, కరస్పాండెంట్ ఎస్ఆర్ రజనీకాంత్ లు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న ప్రయోగాలు**

బీఎస్ఎల్వీ 1,2,3,4 ఉప గ్రహాలను ఇస్రో విజయవంతంగా ప్రయోగించిన తీరు, ఆ సంస్థ తయారు చేసిన శాటిలైట్లు, చంద్రయాన్ వంటి ప్రయోగం గురించి శాస్త్రవేత్తలు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఒక సైన్స్ ప్రయోగం చేయాలంటే కావాల్సిన వస్తువులు ఏమేమి ఉంటాయో చక్కగా వివరించారు. విద్యార్థులలో ఆలోచించే గుణం ఎక్కువగా ఉంటుందని, దానిని ప్రోత్సహించాలని శాస్త్రవేత్తలు సూచించారు.


రాంబాగ్ రామాలయ ముఖ ద్వారం..


శ్రీ సీతా రామ చంద్ర స్వామీ దేవాలయం

## నేడు రాంబాగ్ రామాలయంలో సీతా రాముల కల్యాణం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం) : రాంబాగ్ రామాలయం... ఈ పేరు వింటేనే ఆ ప్రాం తం దేవాలయాలకు ప్రసిద్ధి అని చెబుతుంటారు. సుమారు మూడు వందల సంవత్సరాల కు పూర్రవం ఖాయస్త్ వంశస్థులైన భవానీ ప్రసాద్ కుటుంబీకులు అత్తాపూర్ రాంబాగ్ రామాలయాన్ని నిర్మించారని చెబుతుంటారు. శ్రీ సీతారామ చంద్ర స్వామీ దేవాలయం. దేవాలయం నిర్మాణం తర్వాత ఈ ప్రాంతానికి రాంబాగ్ అని పేరు వచ్చింది. రాంబాగ్‌లో విశాలమైన రామాలయం, గోశాలలు, ముఖ ద్వారం. దేవాలయం ముందు మైదానం ఉంటుంది. ఈ దేవాలయం సమీపంలో శ్రీ అనంత పద్మనాభ స్వామీ దేవాలయం, శ్రీ దుర్గా మాత దేవాలయం, శ్రీ చిన్న అనంతగిరి శివాలయం. శ్రీ సూర్య చంద్రుల దేవాలయాలు ఉన్నాయి.

**రాంబాగ్ రామాలయంలో ప్రతి ఏటా ఘనంగా సీతారాముల కళ్యాణ మహొత్సవాలు :**

అత్తాపూర్ రాంబాగ్ రామాలయంలో ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి సందర్భంగా సీతా రాము ల కళ్యాణ మహొత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఖాయస్త్ వంశీయులు భవానీ ప్రసాద్ కుటు ంబీకుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహొత్సవాలను నిర్వహిస్తారు. భద్రాచలం లో శ్రీ సీతా రాముల కళ్యాణం జరిగే ముహుర్థానికి రాంబాగ్ లో కళ్యాణం చేయడం జరుగుతుందని ఆలయ పూజారి ప్రభాకర్ శ్రీనివాస్ తెలిపారు. దేవాలయం ముందు బాగంలో ఉన్న విశాలమైన ప్రాంగణంలో భక్తులు కూర్చొని ఉండగా వేద పండితులు సీతా రాముల కళ్యాణాన్ని నిర్వహిస్థారు. ఈ దేవాలయం చారితాత్ర్యక దేవాలయం కావడంతో స్థానికులే కాకుండ దూర ప్రాంతాలనుంచి కూడా భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ఈ నెల 7వ తేదీన సాయంత్రం దేవాలయం ముందు బాగంలో ఉన్నటువంటి మైదానం లో జాతర నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు . అదే రోజు రాహణ దహనం చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 9వ తేదీన రాంబాగ్ పరిసర ప్రాంతాలలో స్వామీ వారి ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించడం జరుగుతుం దన్నారు.

**రామాలయాన్ని అభివృద్ధి చేయాలి**

రాంబాగ్ రామాలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ఎంతో చారిత్రాత్మక దేవాలయమైన రాంబాగ్ రామాలయాన్ని కాపాడకపోతే భవిష్యత్ లో ఈ ప్రాంతం అంతా కబ్జాలకు గురై దేవాలయం చిన్నదిగా మారే ప్రమాదం ఉంది.


ఎర్ర బాపు ఇశ్రాయేలు

## ఆత్మీయ సంస్మరణ ఆహ్వానం

బుద్వేల్, ఏప్రిల్ 5(ప్రభాత ఉదయం) : నీతిమంతుని జ్ఞాపకము చేసుకొనుట ఆశీర్వాదకరం అని బైబిల్ గ్రంథము బోధిస్తుంది. అలాంటి కోవకు చెందినవారే ఎర్రబాపు ఇశ్రాయేలు. మంచి కోసం.... పదిమంది శ్రేయస్సు కోసం పాటుపడిన ఆయనను బుద్ధిగా నడుచుకోవాలని చెప్పినందుకు ఓ వ్యక్తి కత్తితో పొడిచి ఇటీవల హత్య చేశాడు. న్యాయవాది, రాష్ట్ర ఉపాది హామీ పథకం మాజీ సభ్యులు, దేవుని సేవకులు అయిన ఎర్ర బాపు ఇశ్రాయేలు ను జ్ఞాపకం చేసుకుంటూ ఈనెల 6వ తేదీన ఆదివారం ఆత్మీయ సంస్మరణ సభను నాదర్ గుల్ డిల్లీ పబ్లిక్ స్కూల్ పక్కన గల కె ఎల్ కన్వెన్షన్ లో నిర్వహిస్తున్నారు. సాయంత్రం 6గంటలకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో స్నేహితులు, బందువులు, అభిమానులు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.



ప్రభాత ఉదయం



## కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

### కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం) మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్ పల్లి నియోజకవర్గం లో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంరం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాల వేసి జయంతి సందర్భంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని, ఇండో పాక్ యుద్ధంలో ఆయన భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి. సంజీవరావు, మేకల మేకల్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర కుమార్, దేవ సహాయం, రేష్మ, సరోజ, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదించడం వెనక ఎంపీడీకే అరుణ కృషి ఎంత ఉంది:

### బిజెపి రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు అప్సర్ పాషా

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5(ప్రభాత ఉదయం) వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం వెనుక ఎంపీ డీకే.అరుణ కృషి చాలా అరుణమ్మ కు రుణపడి ఉంటాము– బోడుప్పల్ వక్ఫ్ బాధితులు.. శనివారం గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు అప్సర్ పాషా మాట్లాడుతూ..వక్స్ చట్టం చారిత్మక బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందడం తో ముస్లిం సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు.. తెలంగాణ లో ముస్లిం సమాజం తరుపున నరేంద్రమోదీ కి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు .ఈ వక్స్ బిల్లు క్రమబద్దీకరించడం తో భవిష్యత్ లో ముస్లిం సమాజానికి యోగకరమైన ఆర్థిక సమాజానికి ప్రగతికి,ఉపయోపడుతాయని దీని వలన ముస్లిం సమాజానికి ఆర్థికంగా లబ్దిచేకూరుతుంది.. జె పి సి కమిటీ సభ్యురాలుగా ఉన్న బిజెపి మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణ ఉండటం తో తెలంగాణ లో ఉన్న బొడుప్పల్ లో 8 వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వారికి ధన్యవాదాలు అని తెలిపారు..అజ్మీర్ దర్గా సజ్జద్ ,నసిరుద్దీన్ చిస్థి వక్స్ బిల్లు కు మద్దతు తెలిపారు..ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లు ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయిందని అన్నారు. ఈ బిల్లుతో ఇప్పుడు సామజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి ప్రవేశస్తున్నామని,ప్రతీ పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ముఖ్యంగా పేద ముస్లిం ల ప్రయోజనాలను దెబ్బతీసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరియు ఇతర విపక్షాలు దేశములో అస్థిరతను సృష్టించడానికి ప్రయత్నించినా ,బీజేపీ పై మోడీ పైన విషం చిమ్మిన మైనార్టీ వర్గాలు వక్ఫ్ సవరణ బిల్లును స్వాగతించాయి.. ఈ విషయాలను ప్రజలోకి తీసుక వెళ్ళాలి అని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు టి. రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ సబ్యుడు బండల వెంకట రాములు,జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, మైనార్టీ మోర్చా నాయకులు మోహిద్ ఖాన్, అసిఫ్,అత్వర్ రహిమాన్, బిజెపి నాయకులు డబ్బిలేటి నరసింహ, మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు..




## అధికారులతోనే ఆటలా

### అడ్వకేట్ ముసుగులో ప్రభుత్వ స్థలంలో ఆక్రమ నిర్మాణం
### అధికారులు అడ్డుకుంటున్నా లెక్కచేయని వైనం
### అడ్వకేట్ తీరుపై స్థానికుల విమర్శలు

చెన్నూర్, ఏప్రిల్ 05. (ప్రభాత ఉదయం) తప్పును వేలెత్తి చూపాల్సిన వారే దారి తప్పుడు పద్ధతిలో అక్రమ నిర్మాణం చేపట్టి ప్రభుత్వ స్థల ఆక్రమణకు యత్నిస్తున్న ఉదంతం చెన్నూరులో చోటు చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు ఇందిరా నగర్ కాలనీలో గల ప్రభుత్వ స్థలంలో ఓ అడ్వకేట్ చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని అధికారులు అడ్డుకుంటున్నా వారి హెచ్చరికలను లెక్కచేయకుండా దర్జాగా ఇంటి నిర్మాణం చేపడుతూ, అధికారుల పట్ల బెదిరింపులకు పాల్పడుతున్నట్లు స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపు 25ఏళ్ల క్రితం చెన్నూరు శివారు సర్వే నెం 631గల ప్రభుత్వ స్థలాన్ని కొందరు వీఆర్ఏ కుటుంబ సభ్యులకు ఇళ్ల నిర్మాణం కోసం కొంత స్థలాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించగా, నేడు అదే స్థలంలో పట్టణానికి చెందిన ఓ అడ్వకేట్ అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీఆర్ఏ కుటుంబ సభ్యుల పిర్యాదుతో సంఘటనా స్థలానికి చెన్నూరు తహసీల్దార్ మల్లిఖార్జున్ తో పాటు చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ అట్టి స్థలం ప్రభుత్వ స్థలమని పేర్కొంటూ, అట్టి నిర్మాణాన్ని నిలిపివేయాలని అడ్వకేట్ ను హెచ్చరించినప్పటికీ, వారి ఆదేశాలను ఏ మాత్రం లెక్కచేయకుండా యదేశ్చగా ఇంటి నిర్మాణం చేపట్టడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. న్యాయం చేయాల్సిన న్యాయవాదే ఇలా తప్పుడు మార్గంలో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు యత్నిస్తూ, ధర్జాగా ఇంటి నిర్మాణం చేపడుతుండడం సబబు కాదని, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించే వారెంత వారైనా సంబంధిత అధికారులు అతనిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు : మురళీకృష్ణ, మున్సిపల్ కమీషనర్ చెన్నూరు**

మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టే వారేంత వారైనా ఉపేక్షించేది లేదు. 5వ వార్డు ఇందిరా నగర్ కాలనీలోని ప్రభుత్వ స్థలంలో చేపడుతున్న ఇంటికి ఎలాంటి అనుమతులు లేవు. ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలని హెచ్చరించినప్పటికి వారిలో మార్పు రాలేదు. అనుమతులు లేకుండా చేపడుతున్న అట్టి ఇంటి నిర్మాణంపై తప్పక చర్యలు తీసుకుంటాం.

## ఆదివాసీలు మనుషులు కాదా?

**పెత్తందారులకు వెట్టిచాకిరి చేయకుంటే ఆదివాసీలకు బ్రతుకు లేదా?**
**ఆదివాసి చేత గొడ్డు చాకిరి చేయించుకుని కులం పేరు తో హింసిస్తు, వేదింపులు గురి చేసి చావుకు కారణమైన అగ్రవర్ణ భూస్వాముల పైన అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలి.**
**మృతుడి కుటుంబానికి 50 లక్షల రూపాయలు రూపాయలు ఇవ్వాలి.**
**అక్రమంగా ఆదివాసీ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నదాన్ని తిరిగి అదివాసికీ ఇవ్వాలిలి**
**ఆదివాసీల భూములను కాజేసిన వారిని,అక్రమ పట్టా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి**
**ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి.**
**పాలేర్ల పై భూస్వాముల ఆగడాలు ఏన్నాళ్లు?**
**ఆదివాసి గిరిజన సంఘం (టాగ్స్), సిపిఎం పార్టీ డిమాండ్**





చెన్నూర్, ఏప్రిల్ 05. (ప్రభాత ఉదయం) మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం మంగేనపల్లి గ్రామానికి చెందిన నాయిని కన్నయ్య అనే 28 సం,, ల ఆదివాసి (%లు+%) యువకుడు అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ భూస్వామి ఎనగంటి చిన్నన్నకు పాలేరు పని చేస్తున్నాడు. పంటకు మందు కొట్టే పెట్రోల్ పంపు ఖరాబు అయినందుకు గాను పంపును ఖరాబు చేసావు అంటూ ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ పంపును ఎప్పుడు రిపేర్ చేయిస్తావురా అంటూ ఇలా అనేక సందర్భాల్లో కులం పేరు తో దూసిస్తూ, ఇష్టం వచ్చినట్లు ఇనగంటి చిన్నన్న రెడ్డి, భార్య లక్ష్మి రెడ్డి లు బూతులు తిడుతూ మానసికంగా వేదింపులకు గురిచెయడం మూలంగా 04 – 04 – 2025 శుక్రవారం రోజున భూస్వామి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకొని చనిపోయాడు. మృతుడు కి భార్య స్వరూప, 9 సం,, లో బాలుడు ఉన్నాడు. మృతుడు కుటుంబం వద్దకు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టాగ్స్) సిపిఎం బృందం వెళ్లి వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం, సిపిఎం నాయకులు బోడెంకి చందు చెన్నూర్ ఏరియా కార్యదర్శి మాట్లాడుతూ ఆదివాసి కన్నయ్య చావుకు కారణం అయిన ఎనగంటి చిన్నన్న రెడ్డి, లక్ష్మి రెడ్డి ల పై ఎస్సీ ఎస్టి ఆట్రాసిటి కేసు నమోదు చేయాలి. కుటుంబ సంరక్షణకై 50 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలి. రెక్కాడితే గాని డొక్కాడని ఆదివాసి నిరుపేద కుటుంబానికి ఇంద్రమ్మ ఇల్లు మరియు 3 ఎకరాల భూమి, పాలేరులపై భూస్వాముల ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, పాలేర్లతో సమయంతో సంబంధం లేకుండా బండ చాకిరీ చేయించుకుని మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. నాయిని కన్నయ్యకు తెలియకుండా సీలింగ్ పట్టా భూమిని యజమాని పట్టా పట్ట చేసుకున్నాడు. ఆ భూమిని తిరిగి కన్నయ్య కుటుంబానికి తిరిగి పట్టా చేసి ఇవ్వాలి. మానసిక ఒత్తడి చేసే ఆదివాసి చావు కారణమైన ఎనగంటి చిన్నన్న, లక్ష్మి ల పై అట్రాసిటీ కేసు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సిడం సమ్మక్క, సిపిఎం నాయకులు శ్యామల ఉమారాణి, నాగజ్యోతి, సరిత, రమాదేవి ఆదివాసి నాయకులు మర్మాల నాగమల్లు, మర్మాల కమాల, ఆలం మదనయ్య, మహేష్, సీడం సాయి, ఆలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలవాలి




డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నా విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5(ప్రభాత ఉదయం) సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శనివారం గద్వాల్ కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి ఎదురుగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా, జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావుతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన అందించిన మహనీయుడని అన్నారు. 1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి గా,కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు.రక్షణ మంత్రిగా ఇండో–పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ అన్నారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొనిహాబాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు, బిసి సంక్షేమ అధికారి సరోజ, ఎస్సీ సంక్షేమ అధికారి రమేష్ బాబు,డిపిఒ నాగేంద్రం,తహసీల్దార్ మల్లికార్జున్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం




జిల్లా ఎస్పీ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి శ్రీనివాస్ రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5(ప్రభాత ఉదయం)బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన శనివారం ఎర్రవెల్లి నివాసంలో నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ చీఫ్ బహిరంగ సభ కోసం సంసిద్ధత, ఏర్పాట్లు మరియు సమీకరణ ప్రణాళికలను సమీక్షించినట్లు తెలిసింది. ఏప్రిల్ 27న ఎల్కతుర్తిలో జరగనున్న పార్టీ రజతోత్సవ బహిరంగ సభ సమావేశానికి ముందు, కొనసాగుతున్న రాజకీయ పరిణామాలు మరియు వివిధ అంశాలపై పార్టీ వైఖరిపై ఆయన చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో మాజీ మంత్రులు సిహెచ్ లక్ష్మారెడ్డి, ఎస్ నిరంజన్ రెడ్డి, వీ శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజేయుడు, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నేతలు డా. ఆంజనేయ గౌడ్, బాసు హనుమంతు నాయుడు, గట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## సమానత్వం కోసం పని చేసిన గొప్ప మానవతావాది జగ్జీవన్ రాం

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 5 (ప్రభాత ఉదయం) బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు ఎత్తిరి రమేష్ అధ్యక్షతన దళిత నాయకులు ఏ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమనికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావ్, నరేందర్ రెడ్డి, కేశవరావులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఆశయాలను కొనసాగిద్దాం అని నినాదం ఇచ్చారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ జగ్జీవన్ రాం బీహార్ రాష్ట్రంలో జన్మించి చిన్ననాటి నుండే కుల వివక్షను ఎదుర్కొని సమానత్వం కోసం పనిచేసిన గొప్ప మానవత వాది అన్నారు. బలహీన వర్గాల ఆర్థిక వెనకబాటుపై అధ్య యనం చేసి సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే అతిపిన్న వయసులో కేంద్ర క్యాబినెట్లో మంత్రిగా మరియు వివిధ మంత్రిత్వ శాఖలలో సుదీర్ఘకాలం పని చేసి దేశానికి సేవలందించి న నాయకుడు బాబు జగ్జీవన్ రాం అని అన్నారు. అలాగె రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా కూడా ఉన్నారని అన్నారు. ఇలాంటి మహానాయకుని ఆదర్శంగా తీసుకొని అతని ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరి పైన ఉ న్నది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామ రాజు, నర్సింగ్ యాదవ్, నరసింహచారి, మనుభూషన్, రాజు, ఆంజనేయులు, జ్యోతి, వెంకటస్వామి రెడ్డి, చాంద్ పాషా,రాయల్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి వేడుకలకు సిద్ధమైన ఆలయం

### బుద్వేల్ లో ఘనంగా నిర్వహించనున్న శ్రీరామనవమి వేడుకలు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 5(ప్రభాత ఉదయం) రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ శివాంజనేయ స్వామి ఆలయం శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబైంది. ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకునే శ్రీరామనవమి వేడుకలకు అన్ని ఏర్పాటు చేశారు. ఆలయాన్ని రంగులతో అలంకరించి రంగురంగుల విద్యుత్ దీపాలతో ఘనంగా అలంకరించారు. శ్రీరామనవమి వేడుకలకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. హైందవ ఆరాధ్య దైవం శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించుకోవటం బుద్వేల్ ప్రజల ఆనవాయితీ.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608